క్లుప్తంగా

4.5 కిలోల కణితి తొలగింపు

మహారాజ్‌పేట (విశాఖ): కేజీహెచ్‌లో వైద్యులు అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. విజయనగరం జిల్లాకు చెందిన టి.రజని ఏడాది కాలంగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ గత నెల 14న కేజీహెచ్ యూరాలజీ విభాగంలో చేరారు. పరీక్షల అనంతరం ఆమె కడుపులోని అడ్రినల్ గ్రంథిలో కుడివైపు 6 సెం.మీ., ఎడమవైపు 28 సెం.మీ మేర కణితి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. లక్ష మందిలో నలుగురికి మాత్రమే వచ్చే 'ఫెలాటరల్ అడ్రినల్ మైలోలిపోమా విత్ కంజెనిటల్ అడ్రినల్ హైపర్‌প্লাস্টিয়া' అనే అరుదైన వ్యాధిగా దీనిని నిర్ధారించారు. యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ చంద్రశేఖర్ వర్మవేత్రకలో, ఎండోక్రినాలజీ, అనస్థీషియా విభాగాల సహకారంతో గత నెల 19న రజనికి శస్త్రచికిత్స చేసి కడుపులో ఉన్న 4.5 కిలోల భారీ కణితను విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం నిలకడగా ఉందటంతో గురువారం డిశ్చార్జ్ చేసినట్లు కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి తెలిపారు. విజయవంతంగా శస్త్రచికిత్స చేసిన డాక్టర్ చంద్రశేఖర్, అనస్థీషియా వైద్యులు కె.శ్రీలక్ష్మి, శరత్ చంద్ర, అప్పలరాజు, వెంకటప్పన్న, దత్రాత్రయ బృందాన్ని సూపరింటెండెంట్ అభినందించారు.

జులై 1న డీఈఈ సెట్

- ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణారావు

ప్రిన్సిపాల్ రామకృష్ణారావు

నెల్లిమర్ల: డిప్లొమా ఇన్ ఎలెక్ట్రికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (డీఈఈ సెట్) జులై 12 తేదీన జరుగుతుందని వేజుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 11 నుంచి తమ హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని చెప్పారు. జులై 4న ఫలితాలు వెలువడతాయన్నారు. 10 నుంచి 15వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ కోసం అవకాశం ఉంటుందన్నారు. 16న సీట్లు కేటాయింపు, 19 నుంచి 23 వరకు డ్రువీకరణపత్రాల పరిశీలన ఉంటుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. 25 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

రెండు లారీలు ఢీకొని డ్రైవర్‌కు గాయాలు

గజపతినగరం రూరల్: మండలంలోని మధుపాడ 26వ నంబర్ జాతీయ రహదారి వద్ద బుధవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్న సంఘటనలో ఓ లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఉన్నాయి. బుధవారం అర్ధరాత్రి సాలూరు నుంచి వస్తున్న లారీ, ఎదురుగా విజయనగరం నుంచి వస్తున్న లారీ మధుపాడ జాతీయరహదారి వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సాలూరు నుంచి వస్తున్న కేరళ ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రోడ్డుకు అడ్డంగా ఉన్న లారీలను పోలీసులు క్రేన్ సహాయంతో పక్కకు తీశారు.

ఫుట్‌బాల్ ఏపీ జట్టు కెప్టెన్‌గా నవీన్

నవీన్‌ను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు

విజయనగరం అర్బన్: జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు కెప్టెన్‌గా స్థానిక సత్య డిగ్రీ/ పీజీ కళాశాల విద్యార్థి పి.నవీన్ ఎంపికయ్యాయడని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వీసాయిదేవ మణి తెలిపారు. ఆనంతపురం జిల్లా సాఫ్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన 'సాఫ్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లీగ్స్' రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో నవీన్ అద్భుతమైన ఆటతీరు కనబరిచి విజేతగా నిలిచాడు. త్వరలో జెంషెడ్‌పూర్‌లో జరగబోయే జాతీయ స్థాయి ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో నవీన్‌ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణ్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీసాయిదేవ మణి, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

ఇంటింట పింఛన్ల పంపిణీకి మంగళం..!

వృద్ధులందరినీ రప్పించి విజయనగరం మండలం పినవేమలి సచివాలయం ఎదురుగా పింఛన్ అందజేస్తున్న ఉద్యోగులు (ఫైల్)

- అందరికీ ఒకే చోట అందజేస్తున్న పరిస్థితి
- వృద్ధులనూ పంచాయతీ కార్యాలయాలకు రప్పిస్తున్న సిబ్బంది
- సర్కారు తీరుతో విస్తుపోతున్న పింఛన్‌దారులు
- వైఎస్సార్‌సీపీ హాయంలో ఉదయం 5 గంటలకే తలుపుతట్టి అందజేత

ఇంటింటికీ వెళ్లి పింఛన్ ఇవ్వాలి

అందరినీ ఒకచోటకు పిలిచి పింఛన్లు పంపిణీ చేయకూడదు. ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేయాలి అలా ఎక్కడైనా అందజేయకపోతే చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాస పాణి, డీఆర్‌డీఏ పీడీ

విజయనగరం పోర్ట్: పింఛన్ల పంపిణీని అపహాస్యం చేసే విధంగా టీడీపీ సర్కార్ వ్యవహరిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో జరిగిన పింఛన్ల పంపిణీకి విరుద్ధంగా ప్రస్తుతం జరుగుతోందని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. లబ్దిదారులు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉంది. ఇంటింటికీ కాకుండా గత టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చిన మాదిరి పింఛన్ దారులను పంచాయతీ కార్యాలయాల వద్దకు, రచ్చబండ వద్దకు రప్పించి పింఛన్లు అన్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇంటింటికీ వచ్చి పింఛన్ పంపిణీ చేయక పోవడం వల్ల లక్షలాది మంది పింఛన్‌దారులు ఇబ్బంది పడుతున్నారు.

ఒకేచోటకు రప్పించి అందజేత

ప్రస్తుత టీడీపీ సర్కార్ పింఛన్‌దారులను రచ్చబండ వద్దకు, పంచాయతీ కార్యాలయం వద్దకు, లేదా వీధిలో ఒకచోట కూర్చుని వారి వీధిలో ఉన్న పింఛన్ దారులందరినీ పిలిపించి అక్కడ ఇస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగులను సైతం రప్పించుకుంటున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇది ఇబ్బందికరమైనా పింఛన్ దారులుకు తప్పని పరిస్థితి.

జిల్లాలో 2,68,072 ఫించన్లు

జిల్లాలో వివిధ కేటగిరిలకు చెందిన పింఛన్లు 2,68,072 ఉన్నాయి. వాటిలో వృద్ధాప్య 1,28,629, వితంతు 73,727, దివ్యాంగ 35,538, ఆభయహస్తం 10,044, ఒంటరి మహిళలు 5,117, డప్పు కళాకారులు 4,005, చేనేత 2,844, గీతకార్మికులు 2,876, మత్స్యకారులు 2,129, చర్మకారులు 1548, ఏఓహెచ్‌డీ 870, డయాలసిస్ 469,కళాకారుల 253, టాన్స్‌జెండర్స్ 26, సైనిక్ వెల్ఫేర్ పింఛన్లు 3 ఉన్నాయి.

వైఎస్సార్‌సీపీ హయాంలో ఉదయం 5 గంటలకే..

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పింఛన్ల పంపిణీలో దేశంలో ఎక్కడా లేనివిధంగా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. వృద్ధులు, దివ్యాంగులు, మెడికల్ పింఛన్లు, ఇతర పింఛన్‌దారులు పంచాయతీ కార్యాలయాల వద్ద గంటల తరబడి నిరీక్షించలేరని వారికి ఇంటి వద్దకే పింఛన్ అందజేయాలనే గొప్ప సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వలంటరీ వ్యవస్థను తీసుకొచ్చారు. వారి ద్వారా తెల్లవారుజామున 5 గంటలకే పింఛన్ దారుల తలుపు తట్టి పింఛన్లు అందజేసేవారు. అంతేకాకుండా అస్పత్రుల్లో చికిత్స పొందే వారి వద్దకు వెళ్లి పింఛన్లు అందజేసేవారు. దీంతో తాతయ్యలు, అస్పత్రులకు వెళ్లి పింఛన్లు అందజేయడానికి టీడీపీ ప్రభుత్వం స్వస్తి పలికేసింది.

గరివిడిలో భారీ చోరీ

చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి మండల కేంద్రంలోని వినాయక కాలనీలో భారీ చోరీ జరిగింది. ఇంటి యజమానులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి ప్రవేశించి నగదు, బంగారం, వెండి ఆభరణాలను అపహరించుకుపోయారు. ఈ చోరీకి సంబంధించి పోలీసులు అందించిన వివరాల మేరకు..కోల నీలో నివాసం ఉంటున్న పిల్లా రామనాయుడు గత నెల 25వ తేదీన వైజాగ్‌లోని తమ బంధువుల ఇంటికి కుటుంబ సమేతంగా ఇంటికి తాళం వేసి వెళ్లారు. వారం రోజుల తరువాత గురువారం మధ్యాహ్నం ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు తీసి ఉండడం గమనించి చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ సమాచారం మేరకు చీపురుపల్లి సీఐ జి.శంకరరావు, గరివిడి ఎస్సై బి.లోకేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం క్లూస్ టీమ్ సభ్యులు ఘటనా స్థలాన్ని సందర్శించి వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. ఈ ఘటనలో సుమారు 3తులాల బంగారు ఆభరణాలు, రూ.1.80 లక్షల నగదు, 160 గ్రాముల వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. కేసు నమోదు చేసిన పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. క్లూస్‌టీమ్ సేకరించిన ఆధారాలు, పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

వ్యసనాలకు అలవాటు పడి.. దొంగలుగా మారి

- మాస్కులు ధరించి దొంగతనాలు చేస్తున్న యువకులు
- నరసన్నపేట పోలీసులకు చిక్కిన నిందితులు

నిందితులను, స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు చూపుతున్న అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ లక్ష్మణరావు

నరసన్నపేట: ఉత్తరాంధ్రలో పలు చోరీ కేసుల్లో నిందితులైన విజయనగరం జిల్లా దెంకాడకు చెందిన మండూరి సంతోష్ కుమార్, బూర ఆశోక్ ఎట్టేకు కన్నసన్నపేట పోలీసులకు చిక్కారు. సత్యవరం సర్వీస్ రోడ్డుపై అనుమానాస్పదంగా ఉన్న వీరిని పోలీసులు పట్టుకుని తమదైన శైలిలో ఆరా తీయగా వలు కేసుల్లో నిందితులుగా తేలింది. వీరి నుంచి రూ.23.64 లక్షల విలువైన 157 గ్రాముల బంగారం ఆభరణాలు, ఒక బజాజ్ పల్సర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావులు నరసన్నపేట సర్కిల్ స్టేషన్‌లో గురువారం విలేకరుల కు వివరాలు వెల్లడించారు. ఈ ఇద్దరు యువకులు కార్పెంటర్ వృత్తి చేసుకుంటూ కాలం గడుపుతూ వ్యసనాలకు బానిసలుగా మారారు. కార్పెంటర్ వృత్తిలో అంతగా డబ్బులు రాకపోవడంతో సులువుగా డబ్బులు సంపాదించాలనే ప్రయత్నాల్లో భాగంగా దొంగతనాలకు పాల్పడ్డారు. ముఖానికి మాస్కులు పెట్టుకొని రోడ్డుపై ఒంటరి మహిళలను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడ్డారని విచారించారు. వారిపై నరసన్నపేట, శ్రీకాకుళం రూరల్, పోలాకి, రాజుపురం పురం, పెందుర్తి, గోపాలపట్నం పోలీసు స్టేషన్లలో 7 కేట్ల చోరీలకు పాల్పడగా కేసులు నమోదయ్యాయని అన్నారు. వీరిని గురువారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. వీరిని అరెస్టు చేయ డంలో కృషి చేసిన నరసన్నపేట ఎస్సై బలివాడ గణేష్‌తో పాటు పలువురు పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారని అన్నారు. సమావేశంలో నరసన్న పేట సీఐ మరడాన శ్రీనివాసరావులతో పాటు పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు.

జులై 1న డీఈఈ సెట్

- ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణారావు

ప్రిన్సిపాల్ రామకృష్ణారావు

నెల్లిమర్ల: డిప్లొమా ఇన్ ఎలెక్ట్రికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (డీఈఈ సెట్) జులై 12 తేదీన జరుగుతుందని వేజుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 11 నుంచి తమ హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని చెప్పారు. జులై 4న ఫలితాలు వెలువడతాయన్నారు. 10 నుంచి 15వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ కోసం అవకాశం ఉంటుందన్నారు. 16న సీట్లు కేటాయింపు, 19 నుంచి 23 వరకు డ్రువీకరణపత్రాల పరిశీలన ఉంటుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. 25 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

ఉసే లేని 'ఉల్లాస్'

- అర్భాటం ఘనం..అమలు శూన్యం
- ప్రశ్నార్థకంగా తయారైన రెండవ విడత కార్యక్రమం

మెరకముడిదాం: చంద్రబాబు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రచారం చేసుకుంటున్న 'అక్షర ఆంధ్రా' (ఉల్లాస్) పథకం క్షేత్రస్థాయిలో నీరుగారుతోంది. ఇప్పటికే మొదటి విడతకే దిక్కులేదంటే.. గత నెల 26 వ తేదీనుంచి రెండవ విడత పేర్లు నమోదు కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తున్నారు. లక్ష్యం గొప్పదే అయిన సదుం కేటాయింపు..వసతుల కల్పనపై మీనమేషాలు లెక్కింపడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భారం కేవలం స్వచ్ఛంద వలంటీర్లపై మోపడం సమంజసంగా లేదని ప్రజాసంఘాల నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. వయోజనులైన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శలు గుప్పిస్తున్నారు..

నిధులేవు..పుస్తకాలు రావు..!

మొదటివిడత పూర్తయి నెలలు గడుస్తున్నా, బాలకేంద్రాల్లో చదువుకున్న వయోజనులకు నేటికీ పూర్తిస్థాయిలో పుస్తకాలు, విద్యాసామగ్రి అందలేదన్న ఆరోపణలు ఉన్నాయి. జూలై 27 నుంచి తరగతులు నిర్వహిస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ, గత యేడాది అనుభవాలను చూస్తే ఈసారి కూడా పుస్తకాల పంపిణీ సకాలంలో జరుగుతుందా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మారిన పనతులు, బడ్జెట్ కేటాయింపులకు తగిలం స్వచ్ఛంద వలంటీర్లపై భారం వేసి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చూస్తోందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు.

లిరికార్డులో లక్షలు..క్షేత్రస్థాయిలో నిల్..

జిల్లాలో లక్షల మంది నిరక్షరాస్యులు ఉన్నట్లు ప్రభుత్వం రికార్డులు చెబుతున్నాయి. అందులో మొదటి విడత కింద లక్షలాది మందిని అక్షరాస్యులుగా మార్చేశామని రికార్డుల్లో చూపిస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో చాలా గ్రామాల్లో వయోజన విద్యా కేంద్రాలు సక్రమంగా నడవడమేలేదని, కేవలం పేర్లు నమోదు చేసుకుని సిదేరిసిలు పంపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆర్థిక అక్షరాస్యత, ఆన్‌లైన్ లావాదేవీలపై అవగాహన కల్పిస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటనలు కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరక్షరాస్యులైన పేదలకు డిజిటల్ మోసాల నుంచి ఎలాంటి రక్షణ లేకుండా పోయిందని మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లక్ష్యాలు పెద్దమి..చర్యలు చిన్నవి..

2030 నాటికి వందశాతం అక్షరాస్యత సాధించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యంగా చెబుతున్నప్పటికీ, దానికి తగ్గట్టు గ్రామాల్లో వయోజన విద్యా కేంద్రాల నిర్వహణకు ప్రత్యేక భవనాలు కానీ, శాశ్వత సిబ్బంది కానీ లేరు. ఉన్నతాధికారుల సమీక్షలు, వలంటీర్ల ఎంపిక పేరుతో కాలయాపన చేయడం తప్ప నిరక్షరాస్యులను క్షేత్రస్థాయిలో కేంద్రాలకు రప్పించేందుకు ఎలాంటి ప్రోత్సాహకాలు అందించడం లేదని, సరుకులు దగ్ధమైతున్నాయి. ప్రభుత్వం బట్వాడైన ప్రచార ఆర్భాటాలు పక్కనపెట్టి, వయోజన విద్యా కేంద్రాలకు బడ్జెట్ కేటాయించి నాణ్యమైన విద్యాసామగ్రిని సకాలంలో అందించాలని డిమాండ్ చేస్తున్నాయి.

నేటి మొక్క రేపటి ఊపిరి..!

- మొక్కలు నాటుదాం..పుడమి తల్లికి కానుకిద్దాం
- ప్రకృతితో సహజీవనమే పర్యావరణ పరిరక్షణ
- నేడే ప్రపంచ పర్యావరణ దినోత్సవం



పర్యావరణ పరిరక్షణకు వ్రతీకగా ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం చిత్రం

విజయనగరం గంటస్తంభం: మనిషి పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు అనలు ఒడి మాత్రం ప్రకృతిదే. గాలి, నీరు, సీసరిచ్చే ప్రకృతి. అలాంటి ప్రకృతిని మనిషి తన చేతులతో నాశనం చేస్తున్నాడు. ఒకప్పుడు ఊరి బయట పెద్ద పెద్ద మర్రిచెట్లు ఉండేవి. వాటి కింద రైతులు సేద తీరేవారు. ప్రయాణికులు కాసేపు విశ్రాంతి తీసుకునేవారు. వట్టలు గూళ్లు కట్టుకునేవి. ఇప్పుడు ఆ చెట్టు స్థానంలో సిమెంట్ కట్టడాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు నందుగా కళకళలాడిన చెరువులు ఇప్పుడు ఎండిన మైదానాలుగా మారుతున్నాయి. అభివృద్ధి పేరుతో మనిషి ప్రకృతిని దూరం చేసుకుంటున్నాడు. కానీ ప్రకృతిని కోల్పోతే అభివృద్ధి కూడా నిలవదనే విషయాన్ని మరిచిపోతున్నాడు.

ప్రకృతి విలాపం వినిపించదా?

ఈ వేసవిలో విజయనగరం జిల్లాలో మండిపోయిన ఎండలకు మధ్యాహ్నం పూట రోడ్లపై జనాలు కనిపించలేదు. చెట్టు నీడ కోసం వెతికే పరిస్థితి వచ్చింది. ఇది కేవలం వాతావరణ మార్పు కాదు..ప్రకృతి మనకు ఇస్తున్న హెచ్చరిక. మనిషి అవసరాల కోసం ప్రకృతిని వాడుకోవడం సహజమే. కానీ స్వార్థం కోసం దోచుకోవడం ప్రమాదకరం. చెట్టు నరికిస్తున్నాం. అడవులను మాయం చేస్తున్నాం. ప్లాస్టిక్‌తో భూమిని నింపేస్తున్నాం. అయినా ప్రకృతి ప్రతీకారం తీర్చుకోవడం లేదు. కానీ తన బాధను ఎండల రూపంలో, తుఫాన్ల రూపంలో, వరదల రూపంలో మనకు చూపిస్తోంది.

పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్

రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. అకాల వర్షాలు, కరువు పరిస్థితులు, వేడిగాలులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం, పరిశ్రమలు, వాహనాల నుంచి వెలువడుతున్న కాలుష్యం గ్లోబల్ వార్మింగ్‌కు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. దీనిని నియంత్రించకపోతే భవిష్యత్తులో మరిన్ని విపత్తులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

విజయనగరం జిల్లాలో పచ్చదన ఉద్యమం:

ఉమ్మడి విజయనగరం జిల్లాలో అటవీశాఖ, వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు పర్యావరణ పరిరక్షణ కోసం విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నాయి. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో మొక్కల నాటడం, అవగాహన ర్యాలీలు, పర్యావరణ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అడవుల విస్తీర్ణం పెంచడం, చెరువులను సంరక్షించడం, ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే పచ్చని భవిష్యత్తు

పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు. ప్రతి పౌరుడు తనవంతు బాధ్యతగా మొక్కలు నాటడం, సీటిని ఆదా చేయండం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వరసరాలను పరుశభ్రంగా ఉంచడం వంటి చర్యలు చేపట్టాలి. అప్పుడే భావితరాలకు పచ్చని భవిష్యత్తు అందించగలం.

నాటిన మొక్కను కాపాడితే పర్యావరణానికి మేలు..



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలి. జిల్లాలో లక్షలాది మొక్కలు పెంచకానికి లక్ష్యాలు నిర్దేశించాం. పచ్చదనం పెరిగితేనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుంది. ప్రతి ఇంటి ముందూ ఒక మొక్క, ప్రతి గ్రామంలో ఒక పచ్చని ఉద్యమం అవసరం

బిర్లంగి రామ్‌నరేష్,
ఫారెస్ట్ రేంజ్ అధికారి, విజయనగరం

8న అంబేడ్కర్ గురుకులాల్లో ఖాళీ సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

ఎం.మోహన్‌రావు, ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ

విజయనగరం అర్బన్: ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న డాక్టర్ బీఆర్‌అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో (జోన్–1 పరిధిలో) వివిధ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి విజయనగరం జిల్లా సమన్వయ అధికారి ఎం.మాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులకు ఇదొక మంచి అవకాశమని పేర్కొన్నారు. ఈ సీట్ల భర్తీకి సంబంధించి ఈ నెల 8న జిల్లాలోని పీవురువల్లిలో గల డాక్టర్ బీఆర్‌అంబేడ్కర్ గురుకుల పాఠశాల ఆవరణలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు.

తరగుల వారీగా ఖాళీగా ఉన్న సీట్ల వివరాలు ఇలా..

5వ తరగతి ప్రవేశాల్లో బాలుర పాఠశాలల్లో 255 సీట్లు, బాలికల పాఠశాలల్లో 341 సీట్లు ఉన్నాయి. ఇంటర్మీడియట్ ప్రవేశాల్లో భాగంగా బాలుర కళాశాలల్లో 224 సీట్లు, బాలికల కళాశాలల్లో 202 సీట్లు ఖాళీగా ఉన్నాయి. బ్యాక్‌లాగ్ సీట్లుగా 6వ తరగతి బాలుర పాఠశాలల్లో 162, బాలికల పాఠశాలల్లో 169 ఖాళీలు ఉన్నాయి. 7వ తరగతిలో బాలుర పాఠశాలల్లో 47 సీట్లు, బాలికల పాఠశాలల్లో 86, 8వ తరగతి బాలుర పాఠశాలల్లో 19, బాలికల పాఠశాలల్లో 84, 9వ తరగతి బాలుర పాఠశాలల్లో 45, బాలికల పాఠశాలల్లో 9 సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. సీట్లు అన్నీ కేవలం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మాత్రమే అని, అర్హత ఆసక్తిగల విద్యార్థులు తమకు సంబంధించిన అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలతో ఈ నెల 8న చీపురుపల్లిలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల కౌన్సెలింగ్ కేంద్రానికి నేరుగా హాజరుకావాలని ఆమె కోరారు.

రేపటి నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు

విజయనగరం అర్బన్: జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షల కాపట్టిన అర్‌డబ్ ఎస్.శివిబినినాయుడు విడుదల చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధాన పరీక్ష కేంద్రంగా నిర్దేశిస్తూ జనరల్, ఒకేషనల్, ఇతర సబ్జెక్టుల వారీగా పరీక్షల తేదీలను ప్రకటించారు. జనరల్ కోర్సుల ప్రాక్టికల్స్ షెడ్యూల్‌లో ఈ నెల 7వ బోటనీ, 8వ జువాలజీ, 8, 9 తేదీల్లో ఫిజిక్స్, 10, 10 తేదీల్లో కెమిస్ట్రీ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. వొకేషనల్ కోర్సుల షెడ్యూల్‌లో ఈ నెల 7, 8 వ తేదీల్లో వొకేషనల్ గ్రూపులు, 10, 11 తేదీలలో వొకేషనల్ థ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. వొకేషనల్ ప్రాక్టికల్ పరీక్షల కేంద్రాలు కొత్తవి లవి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాల, గర్ల కేజీబీవీ, గజపతినగరం శ్రీకృష్ణజూనియర్ కళాశాల ప్రాంతాల్లో నిర్వహిస్తారు. ఈ నెల 6న ఎన్సిసి కేడెట్స్ ఎడ్యుకేషన్, 12న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వేల్యూస్ సబ్జెక్టుల పరీక్ష ఉంటాయని తెలిపారు. విద్యార్థులందరూ తమ హాల్ టికెట్లు కేటాయించిన సమయం ప్రకారం, ఆయా పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరై పరీక్షలు రాసుకోవాలని ఆర్‌ఐఓ కోరారు.

విద్యుత్ షాక్‌తో విలేజ్ ఎలక్ట్రికల్ వర్కర్ మృతి



సాయిబాబు (ఫైల్)

చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి మండలంలోని బొంకపల్లి గ్రామానికి చెందిన విలేజ్ ఎల్క్ట్రికల్ వర్కర్ (వీఈఏబ్ల్యూ) లోచర్ల సాయిబాబు విద్యుత్ షాక్ తగిలి మృతిచెందాడు. బుధవారం రాత్రి జరిగిన ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల మేరకు వర్షాల కారణంగా తలెత్తిన విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు సాయబాబు నిరుగుడేపల్లి వద్ద గల ఏబీస్విస్‌నను ఆఫ్ చేసేందుకు విద్యుత్ స్తంభం ఎక్కాడు. ఈ క్రమంలో విద్యుత్ వైర్ పక్కనే ఉన్న హెచ్ లైనుకు తగలడంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. ఈ సంఘటనను ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. దీనిని నియంత్రించకపోతే భవిష్యత్తులో మరిన్ని విపత్తులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

గమనిస్తుండగా వెంటనే విద్యుత్‌తాళ అధికారులకు సమాచారం అందించి విద్యుత్ ప్రమాదానికి గురైన సాయిబాబును రాజాం ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లగా అప్పటికే సాయిబాబు ప్రాణాలు కోల్పోయాడు. సాయిబాబు చీపురుపల్లి ఏపీఈపీడీసీఎల్